

RNI NO. TELTEL201876342

# లోకంతీరు

సామాజిక, రాజకీయ దిన పత్రిక

స్పెషల్ సంచిక

నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ మంగళవారం 13-08-2024 పేజీలు : 05 వెల : 3.00


## తెలంగాణలో హ్యుందాయ్ కొత్త మెగా టెస్టింగ్ సెంటర్



- ఇంజనీరింగ్ సెంటర్ విస్తరణకూ పెట్టుబడులు..
- పెరగనున్న ఉద్యోగ అవకాశాలు
- Hyundai Motor ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చలు

**హైదరాబాద్, ఆగస్ట్ 12 ( లోకంతీరు ) :** ప్రపంచ ప్రఖ్యాత హ్యుందాయ్ మోటార్స్ సంస్థ తన సరికొత్త మెగా టెస్టింగ్ సెంటర్ ను తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది.భారీ ఎత్తున ఏర్పాటు కానున్న మెగా టెస్టింగ్ సెంటర్‌లో ఆటోమేటివ్ టెస్ట్ ట్రాక్ సదుపాయంతో పాటు అత్యాధునిక టెస్ట్ కార్ల తయారీ సౌకర్యం (EVలతో సహా) ఉంటుంది. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం హ్యుందాయ్ మోటార్స్ ప్రతినిధులతో ఈ మేరకు చర్చలు జరిపింది.హ్యుందాయ్ మోటార్స్ అనుబంధ హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా తెలంగాణలో మెగా టెస్టింగ్ సెంటర్ ఏర్పాటు కానుంది. అలాగే హైదరాబాద్‌లో ఇప్పటికే ఉన్న ఇంజినీరింగ్ కేంద్రాన్ని ఆధునీకరించి, విస్తరించడానికి కూడా పెట్టుబడులు పెట్టనున్నట్లు హ్యుందాయ్ మోటార్స్ తెలిపింది.తెలంగాణలో ఇప్పటికే ఉన్న ఇంజనీరింగ్ సెంటర్ విస్తరణతోపాటు కొత్తగా మెగా టెస్టింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం ఆసియా పసిఫిక్ ప్రాంతంలో తమ వ్యాపార విస్తరణకు ఎంతో కీలకమని హ్యుందాయ్ మోటార్స్ ప్రతినిధులు తెలిపారు. ఇలాంటి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి హ్యుందాయ్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రపంచ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అనుకూలమైన వాతావరణం, ప్రభుత్వం విధానాలు తెలంగాణలో ఉన్నాయని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గుర్తుచేశారు.హ్యుందాయ్ మోటార్స్ సంస్థ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో సీఎంతోపాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, ఉన్నతాధికారులు కూడా ఉన్నారు.తెలంగాణలో హ్యుందాయ్ మెగా టెస్టింగ్ సెంటర్ ఏర్పాటు ద్వారా అనుబంధ సంస్థలు కూడా రానున్నాయి. తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగానూ భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.




## వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో కొరియా పెట్టుబడులు

- బిజినెస్ రౌండ్‌టేబుల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పిలుపునకు టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలత



**వరంగల్,ఆగస్టు 12 (లోకంతీరు) :** వరంగల్ లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు కొరియన్ కంపెనీలు ఆసక్తి వ్యక్తం చేశాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పిలుపుతో ఈమేరకు కొరియా టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలంగా స్పందించింది.దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పలు గ్లోబల్ కంపెనీల అధినేతలు, బిజినెస్ గ్రూపులతో సమావేశాలు, చర్చలు జరుపుతున్నారు. ఈక్రమంలోనే కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో జరిగిన బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. టెక్స్‌టైల్ రంగం విస్తృతికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కార్యాచరణ స్థానిక కంపెనీలతోపాటు ప్రపంచ స్థాయి కంపెనీలకు కూడా అనుకూలంగా ఉందని సీఎం తెలిపారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు సంబంధించిన అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు.యంగాన్ కార్పొరేషన్ చైర్మన్ కియాక్ సంగ్, కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ సొయంగ్ జూ సహా 25 అగ్రశ్రేణి టెక్స్‌టైల్ కంపెనీల అధినేతలు ఈ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి గారి వెంట పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, ఉన్నతాధికారులు కూడా సమావేశంలో ఉన్నారు.

## రేషన్ డీలర్ల కేటాయింపులో అవినీతి అక్రమాలు జరిగితే సహించేది లేదు?



- వ్రాత పరీక్ష, మౌఖిక పరీక్ష లో అర్హత సాధించిన వారికి..!
- అర్హత ఉన్నవారికి షాపు కేటాయింపు జరగాలి..!
- అవినీతి రహిత కామారెడ్డి కోసం...!
- ప్రతి బీజేపీ కార్యకర్త ముందుకు రావాలి..!
- వచ్చే ఎన్నికల్లో కామారెడ్డి మున్సిపాలిటీ బీజేపీ కైవసం..!
- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

**కామారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 12 ( లోకంతీరు ) :** కామారెడ్డి పట్టణ కార్యవర్గ సమావేశం సోమవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ రేషన్ దుకాణం డీలర్ల కేటాయింపులో ఎలాంటి అవకతవకలు జరిగినా సహించేది లేదనీ అన్నారు. దరఖాస్తు చేసుకుని వ్రాత పరీక్ష, మౌఖిక పరీక్ష లో అర్హత సాధించిన వారికి మాత్రమే రేషన్ షాపు కేటాయింపు ఉంటుందని అన్నారు. వేరే నియోజక వర్గాలలో కేటాయింపు ప్రక్రియ ఎలా జరుగుతుందో తెలియదు కానీ కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని 25 రేషన్ దుఃఖానాలకు గాను ఒక్క రేషన్ షాపు డీలర్ నియామకంలో కూడా అవకతవక జరగదని అన్నారు. అవినీతి రహిత కామారెడ్డి కోసం ప్రతి బీజేపీ కార్యకర్త ముందుకు రావాలనీ అన్నారు. అందుకోసం ఒక్క ఎమ్మెల్యే



గెలిస్తే సరిపోదని తనతో పాటు కౌన్సిలర్, సర్పంచ్ వంటి స్థానిక నాయకులు కూడా బీజేపీ వారు గెలిస్తేనే సాధ్యమవుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కామారెడ్డి మున్సిపాలిటీ బీజేపీ కైవసం అవుతుంది ఆశా భావం వ్యక్తం చేశారు. అదేవిధంగా కామారెడ్డి బిజెపి అడ్డగా మారుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు.

లోకంతీరు
RNI NO. TELTEL2018 76342
నిజామాబాద్ కామారెడ్డి
పేజి-2
నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ మంగళవారం 13-08-2024 పేజీలు : 05 వెల ; 3.00

# మాలల సంక్షేమ ఐక్యవేదిక సమావేశం

**- మాల సంఘం ఆధ్వర్యంలో ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సంఘీభావం.**





**బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 12 ( లోకంతీరు ) :** భీంగల్ పట్టణంలోఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో, ంగల్ జేబిన్ ఫంక్షన్ హాల్ లో మలాల సంక్షేమ ఐక్యవేదిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మండలంలోని అన్ని గ్రామాల నుంచి మాలలు పెద్ద సంఖ్యలో మహిళలు సహితం పాల్గొని సంఘీభావం తెలిపారు. రాబోయే రోజుల్లో మన మాల జాతి యొక్క అత్యుత్వం అభివృద్ధి కోసం మనం అందరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క ఆచరణకు కంకణం కట్టుకొని ముందుకు సాగాలని తీర్మానం చేశారు. అనంతరం భీంగల్ బస్టాండ్ నుండి నినాదాలు చేస్తూ కలినడకతో ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆల్ మాల స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాలు ఎస్సీ మలాల ఉపకులాలకు అన్యాయం చేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ ఉపసంహరించుకోకుంటే కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి మెడలు వంచి మా హక్కులు మేము సాధించుకుంటామని హెచ్చరించారు. రానున్న రోజుల్లో పై మూడు జిల్లాలు తిరుగుతూ మాల జాతిని ఏకం చేసి హైదరాబాదులో శక్తి ప్రదర్శన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలలో మాల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు మనువాద పార్టీ బిజెపి కుట్ర

**- ఎస్సీ రిజర్వేషన్ 30% పెంచాలి**

**- మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ పసుల రాంమూర్తి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12 ( లోకంతీరు ) :** మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు జూపాక సుధీర్ అధ్యక్షతన దేశ రాజధాని ఢిల్లీలో ఆదివారంజంతర్ మంతర్ వద్ద ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పసుల రాంమూర్తి హాజరై ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు మనువాద పార్టీ బిజెపి కుట్ర అని తెలిపారు. దేశంలో ఎన్నో సమస్యలు ఉంటే సాధ్యం కాని వర్గీకరణపై సుప్రీం కోర్టు సమయాన్ని వృధా చేశారని మండిపడ్డారు. సుప్రీం కోర్టు కూడా రాజ్యాంగానికి లోబడి పనిచేయాలన్నారు. సుప్రీం కోర్టు బిజెపి జేబు సంస్థగా మారిందన్నారు. దళితులను క్రిమిలేయర్ ద్వారా దెబ్బతీయాలని



మునుముందు రిజర్వేషన్ రద్దు చేయాలని కుట్ర దాగి ఉందన్నారు. సనాతన ధర్మం పేరుతో ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీలను అణిచివేయాలని ప్రధానమంత్రి మోడీ నిరంకుశ పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. షెడ్యూల్ కులాల రిజర్వేషన్ 15 నుండి 30 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. బిజెపి పార్టీని దేశవ్యాప్తంగా ఉద్యమం చేసి బొంద పెడదామన్నారు. ఈ కార్యక్రమంలో పసుల రామ్మూర్తి జాతీయ అధ్యక్షులు, జూపాక సుధీర్ రాష్ట్ర అధ్యక్షులు, బంగారు సాయిలు మాల మహానాడు సీనియర్ నాయకులు, సోగ్గాల కిష్టయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు,నస్పూర్ నర్సింగ్ మాల మహానాడు సీనియర్ నాయకులు, పెరుమాండ్ల రాజానర్సు రాష్ట్ర కార్యదర్శి, ఆరే దేవకర్ణ మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు,గంట భవిత మహిళ రాష్ట్ర కార్యదర్శి,మగ్గిడి దీపక్ జాతీయ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, కంకణాల రమేష్, మాసు సుధాకర్, శ్రీనివాస్, దమ్మల నరేష్, సక్కి విజయ్ కుమార్, సక్కి చంద్ర శేఖర్, కురుమ నర్సయ్య, సుతారి సుధాకర్, గోను గోపుల లింగం, సంగి రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

**- షరతులు లేకుండా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయాలి**

**- భారతీయ విద్యార్థి మోర్చ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ తరలి వెళ్లిన విద్యార్థులు**

**- బి వి ఎం రాష్ట్ర కార్యదర్శి జీవియం విట్టల్**




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12 ( లోకంతీరు ) :** పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, విద్య రంగ సమస్యలను పరిష్కరించాలని భారతీయ విద్యార్థి మోర్చా ( బి వి ఎం) ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కు వందలాది తరలి వెళ్లారు. ఈ సందర్భంగా భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు చెల్లించాల్సిన 8 వేయిల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని విద్యారంగ సమస్యను పరిష్కరించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వందలాది మంది విద్యార్థులు తరలి వెళ్లి ధర్నా నిర్వహించారు.

3లో

# కొండాపూర్ గ్రామంలో అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఆధ్వర్యంలో రైతు పొలం బాట




**కామారెడ్డి జిల్లా రాజంపేట , ఆగస్టు 12 ( లోకంతీరు ) :** రాజంపేట మండలం కొండాపూర్ గ్రామంలో సోమవారం ఎన్ డి పి సి ఎల్ అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్ మారుతి ఆధ్వర్యంలో రైతు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు స్టార్టర్ డబ్బాలో ఎప్పటికప్పుడు ఫీసులను సరి చేసుకోవాలని మోటార్లకు కెపాసిటర్లను అమర్చుకోవాలని తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ కు సంబంధించిన పనులను రైతులు చేయకూడదని ఏదైనా ఉంటే లైన్ మెన్ సహకారం తీసుకొని పనులు చేసుకోవాలని వివరించారు. పందులకు సంబంధించి పంట సంరక్షణకు కరెంటు వేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ సుధాకర్, లైన్ మెన్ స్వామి రెడ్డి, జూనియర్ లైన్ మెన్ సుభాష్, రైతులు కాంతారావు, లింగం తదితరులు పాల్గొన్నారు.

లోకంతీరు

RNI NO. TELTEL201876342

నిజామాబాద్ కామారెడ్డి

పేజి-3

నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ | మంగళవారం | 13-08-2024 | పేజీలు : 05 | వెల : 3.00

( రెండవ పేజీ తరువాయి )

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి



గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన లక్షలదిమంది విద్యార్థులకు సకాలంలో ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయకపోవడం వలన చాలామంది విద్యార్థులు చదువుకు దూరం అవ్వడం జరిగిందన్నారు. ఉన్నత విద్య కోర్సులకు వెళ్లే విద్యార్థులు కూడా ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల కళాశాలో అడ్మిషన్లు కోల్పోతున్నారు. కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల సర్టిఫికెట్లను ఇస్తున్నారన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి ఫీజు బకాయిలు పెండింగ్లో ఉండటం వలన చిన్నచిన్న కళాశాలలు పూర్తిగా మూసివేసే వరకు వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న బకాయిలను విద్యాసంస్థల యజమాన్యాలు సెటిల్ చేసుకోవాలని అనడం సిగ్గుచేటన్నారు. ఎలాంటి షరతులు లేకుండా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. అలాగే విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని ఎమ్మెల్యేలను, మంత్రులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ విద్యార్థి మోర్చా జిల్లా ఇంచార్జ్ బుల్లెట్ చక్రవర్తి, భారతీయ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, గడ్డం రవి, బీవీఎం టౌన్ అధ్యక్షులు శివ, జిల్లా నాయకులు అజయ్, శివరాం, శ్రవణ్, అజయ్, అభిలాష్, శ్రీయేష్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి , ఆగస్టు 12 ( లోకంతీరు ) :** జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 170 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులను ఆన్లైన్లో నమోదు చేయాలని కోరారు. దరఖాస్తులను పెండింగ్లో ఉంచవద్దని వివిధ శాఖల అధికారులకు సూచించారు. శాఖల వారీగా పెండింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల్లో పెండింగ్ ఫిర్యాదులను పూర్తి చేయాలని కోరారు. ప్రజావాణిలో మొత్తం 170 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 86 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తులను పరిష్కరించడంపై జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ప్రజావాణిలో డిఆర్డిఓ సురేందర్, జడ్పీ సీఈవో చందర్ నాయక్, సిపిఓ రాజారాం, డిపిఓ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బాల్కొండ లో ఆరోగ్య శిబిరం



**బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 12 ( లోకంతీరు ) :** బాల్కొండ మండలకేంద్రంలోని పోచమ్మ గల్లిలో డాక్టర్ స్రవంతి ఆధ్వర్యములో ఆరోగ్య క్యాంప్ నిర్వహించడం జరిగింది అందులో భాగంగా 42 మందిని పరీక్షించడం జరిగింది అందులో 3 కి జ్వరము ఉండడం వలన వారికి రక్త నమూనాలను సేకరించడం జరిగింది అదే విధంగా వైద్య సిబ్బంది 70 ఇండ్లను సందర్శించి కీటకాల వల్ల వచ్చే మలేరియా, డెంగ్యూ,చీకున్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు మరియు టైఫాయిడ్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో పర్యవేక్షకురాలు మెరామ్మ ,అరోగ్య కార్యకర్త సుజాత మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి , ఆగస్టు 12 (లోకంతీరు) :** ఆగస్ట్ 15 న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించడానికి జిల్లా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి అధికారులతో స్వతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు వీఐపీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కూర్చోవడానికి కావలసిన ఫర్నిచర్ సమకూర్చాలన్నారు. సౌండ్ సిస్టం, షామియానాలు, తాగునీరు, పరేడ్ గ్రౌండ్ ముస్తాబు, శకటాలు, స్టాళ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పోలీస్, అగ్నిమాపక, అటవీ , జిల్లా వైద్య, ఆరోగ్య, వ్యవసాయం, రోడ్డు రవాణా శాఖలో ఆధ్వర్యంలో శకటాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా ఉద్యానవన, మిషన్ భగీరథ, మునిసిపల్, గ్రామపంచాయతీ, వ్యవసాయం, విద్య, అటవీశాఖ, మహిళా ,శిశు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, ఉపాధి హామీ, ఇందిరా క్రాంతి పథకం శాఖల ఆధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఓ రాజారాం, డి ఆర్డిఓ సురేందర్, జెడ్పి సీఈవో చందర్ నాయక్, డిపిఓ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారిని భాగ్యలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం....

## మమతా బెనర్జీకి ప్రియాంకగాంధీ విజ్ఞప్తి

- ఇది హృదయవిదారకమైన ఘటనగా అభివర్ణించిన ప్రియాంకగాంధీ
- నిందితులను కఠినంగా శిక్షించాలని మమతా బెనర్జీకి విజ్ఞప్తి
- అప్పుడే మృతురాలి కుటుంబానికి న్యాయం జరుగుతుందని వ్యాఖ్య







కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ పై అత్యాచారం, హత్యపై కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ స్పందించారు. ఈ ఘటన బాధాకరమని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఇది హృదయవిదారకమైన ఘటనగా అభివర్ణించారు. ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసి, నిందితులను కఠినంగా శిక్షించాలని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి విజ్ఞప్తి చేశారు. అప్పుడే మృతురాలి కుటుంబానికి, వైద్య సిబ్బందికి న్యాయం జరుగుతుందన్నారు. మహిళలు పని చేసే ప్రదేశంలో భద్రత అనేది పెద్ద సమస్యగా మారిందని వాపోయారు. మహిళల భద్రత కోసం తీవ్రమైన కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

లోకంతీరు

RNI NO. TELTEL201876342

నిజామాబాద్ కామారెడ్డి



నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ | మంగళవారం | 13-08-2024 | పేజీలు : 05 | వెల : 3.00

# అంతర్జాతీయ యువజన దినోత్సవం

## - మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ




కామారెడ్డి ప్రతినిది,ఆగస్టు 12 ( లోకంతీరు) : సూర్య ఆరోగ్య సంస్థ, ఐ.ఎస్. ఆర్.డి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సాందీవని డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ విచ్చేసి ఇందుప్రియ మాట్లాడుతూ,యువతను ఉద్దేశిం మార్గదర్శనం చేస్తూ సమాజంలో సాంకేతిక రంగం వృంతలు తొక్కుతున్న తరుణంలో ఒక్క క్లిక్ ద్వారా అనేక నవమాచారాన్ని పొందగలం సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి ఒక క్లిక్ ద్వారా అనేక రంగాల్లో స్థిర పడ్డటువంటి ఎందరో మనకు కనబడుతుంది సాంకేతికతను అందుపించుకుని సుస్థిరమైన ఉద్యోగ అవకాశాలు ఉద్యోగాల్లో ఇచ్చే విధంగా మరియు ఇన్నోవేటివ్ గా నిర్మాణం కావాలని యువత సామాజిక స్పృహ తోటి సమాజంలో సేవ గుణాన్ని అలవర్చుకోవాలి దేశరక్షణ సమాజ శ్రేయస్సు పర్యావరణ పరిరక్షణ యువత రాజకీయాల్లోకి రావడం అనేక రంగాల్లో యువత సాధించలేనిది అంటూ ఏదీ లేదు యువత తలచుకుంటే దేశ పురోగతిలో క్రియాశీలకమైన పాత్రను పోషించడం మరియు యువశక్తి గురించి మాట్లాడడం జరిగింది.

# ప్రపంచవ్యాప్తంగా గూగుల్ సేవలకు అంతరాయం

- జీమెయిల్, సెర్చ్, యూట్యూబ్‌ను యాక్సెస్ చేయలేకపోయిన యూజర్లు
- అమెరికా, యూకేతో పాటు ప్రపంచవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అంతరాయం
- అమెరికా కాలమానం ప్రకారం ఉదయం తలెత్తిన సమస్య




హైదరాబాద్, ఆగస్ట్ 12 ( లోకంతీరు ) : అమెరికా కాలమానం ప్రకారం ఉదయం తలెత్తిన సమస్య ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో గూగుల్ సేవలకు అంతరాయం ఏర్పడింది. జీమెయిల్, సెర్చ్, యూట్యూబ్ యాక్సెస్ చేయలేకపోతున్నామంటూ వినియోగదారులు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. అమెరికా సమయం ప్రకారం ఉదయం తొమ్మిది గంటలకు అంతరాయం ఏర్పడింది. అమెరికా, యూకేతో పాటు యూరోప్, ఆసియా, సౌత్ అమెరికాలోని పలు ప్రాంతాల్లో నెటిజన్లు సమస్యను ఎదుర్కొన్నారు. ఇటీవల క్రౌడ్ స్ట్రైక్ కారణంగా విండోస్‌లో తీవ్ర సమస్య తలెత్తగా, తాజాగా గూగుల్ కు సమస్య ఎదురవడం గమనార్హం. దీనికి సంబంధించి గూగుల్ ప్రకటన చేయాల్సి ఉంది. అమెరికాలో లక్షలాదిమంది ఉదయం పని ప్రారంభించిన సమయంలో వారి మెయిల్స్ పని చేయలేదు... కంటెంట్ కోసం గూగుల్ (సెర్చ్) చేయలేకపోయారు... వీడియోలు చూడలేకపోయారు. అమెరికాలో 57 శాతం మంది సెర్చ్, 32 శాతం మంది వెబ్ సైట్, 11 శాతం మంది గూగుల్ డ్రైవ్‌తో సమస్యను ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డి పర్యటనపై నోటికొచ్చినట్టు కూస్తున్నారు

## - ఆది శ్రీనివాస్



రేవంత్ రెడ్డి బృందం అమెరికాకు సరికొత్త తెలంగాణను పరిచయం చేసిందన్న శ్రీనివాస్ రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం కావడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని వ్యాఖ్య బుర్రలేని బీఆర్ఎస్ నేతలు కేటీఆర్ రాసిచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నారని ఆగ్రహం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనపై బీఆర్ఎస్ వాళ్లు సోషల్ మీడియాలో నోటికొచ్చినట్టు కూస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి బృందం అమెరికాకు సరికొత్త తెలంగాణను పరిచయం చేసిందన్నారు. తెలంగాణను పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చుతున్నారన్నారు. పెట్టుబడులే లక్ష్యంగా సాగుతున్న ఈ పర్యటన విజయవంతం కావడాన్ని బీఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతోందన్నారు.

బీఆర్ఎస్ హయాంలో సూటుబూటు వేసుకొని వెళ్లిన కేటీఆర్ ఎన్ని కంపెనీలను తీసుకు వచ్చాడో చెప్పాలని ప్రశ్నించారు. నాడు కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగిన ఎంవోయూలన్నీ ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయని విమర్శించారు. ఒప్పందం చేసుకున్న కంపెనీలకు గత ప్రభుత్వం సరైన వసతులు కల్పించలేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పర్యటనను తక్కువ చేసి చూపించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు చేస్తోందని ధ్వజమెత్తారు.బుర్రలేని వాళ్లు కేటీఆర్ రాసిచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నారన్నారు. తమ హయాంలో అంగుళం భూమి కేటాయించకముందే మనీలాండరింగ్ ఆరోపణలు చేయడం దారుణమన్నారు. కేటీఆర్ పదేళ్ల పాటు సూటుబూటు వేసుకొని హడావుడి చేస్తే రేవంత్ రెడ్డి 8 నెలల కాలంలోనే సమాధానం చెప్పారన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేటు ఉద్యోగాల కల్పన కోసం తాము ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. తెలంగాణ అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యమన్నారు.మూడుసార్లు దావోస్ వెళ్లిన కేటీఆర్ ఎన్ని కంపెనీలు తీసుకువచ్చారో చెప్పాలని నిలదీశారు. విదేశీ పర్యటనల పేరుతో దుబాయ్ వెళ్లి బిల్డింగ్‌లు కొనుక్కున్న వారితో రేవంత్ రెడ్డికి పోలికనా? అని మండిపడ్డారు. కేటీఆర్ ఇచ్చిన స్క్రిప్ట్ చదివి దిగజారవద్దని బీఆర్ఎస్ నేతలకు సూచించారు. తమ ప్రభుత్వం ఇలాగే పని చేస్తే బీఆర్ఎస్ పని ఖతమవుతుందని ఆ పార్టీ నేతలు ఆందోళన చెందుతున్నారని ఎద్దేవా చేశారు.




లోకంతీరు
- సామాజికం
- రాజకీయం
- క్రైమ్
- విద్య,ఉద్యోగం
పత్రిక యందు పని చేయుటకు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
Contact : 7780404865
9346893368

## భక్తి సమాచారం


### దైవానికి ఇలా నమస్కరించాలి

అనునిత్యం ఆలయానికి వెళ్లి దైవ దర్శనం చేసుకునేవాళ్లు కొందరైతే, పర్వదినాల్లో .. విశేషమైన రోజుల్లో మాత్రమే ఆలయానికి వెళ్లి స్వామివారికి పూజాభిషేకాలు జరిపించేవాళ్లు కొందరు. ఆలయానికి వెళ్లిన ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలనే ఎక్కువగా



కోరుకుంటూ వుంటారు. అయితే ఈ సమయంలో భక్తులు స్వామివారికి ఎదురుగా నుంచుని ఆయన దర్శనం చేసుకుంటూ వుంటారు. అలా కాకుండా భక్తులు ఒక వైపున .. పక్కకి నిలబడాలని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. గర్భాలయంలోని మూలమూర్తికి కుడివైపున అర్చక స్వామి ఉండి పూజాభిషేకాలు నిర్వహించి హారతి ఇస్తాడు. అదంతా స్పష్టంగా కనిపించాలంటే, భక్తులు గర్భాలయం వెలుపల స్వామివారికి ఎడమపక్కన నిలబడవలసి ఉంటుంది. ఇక పెద్దలకి ఎదురుగా నిలబడి ఎలాగైతే నమస్కరించమో, అలాగే భగవంతుడికి కూడా ఎదురుగా నిలబడి నస్కరించకూడదు. ఒక పక్కకి నిలబడే నమస్కరించవలసి ఉంటుంది. ప్రధాన దైవానికి ఎదురుగా హనుమంతుడు .. గరుత్మంతుడు .. నంది వంటి .. ప్రతిమలు ఉంటాయి. వాటికి .. స్వామికి మధ్యలో నుంచోరాదనేది మరో కారణంగా పెద్దలు చెబుతుంటారు.

### వ్యాధులను నివారించే విమలాదిత్యుడు





కాశీ క్షేత్రానికి వెళ్లాలనే ఆలోచన చేయగానే సమస్త పాపాలు నశిస్తాయని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. అత్యంత ప్రాచీనమైన ఈ క్షేత్రం అనేక విశేషాల సమాహారంగా కనిపిస్తుంది. ఇక్కడ సూర్యభగవానుడు కొలువైన 12 ఆలయాలు కనిపిస్తాయి. ఒక్కో ఆలయంలో సూర్యభగవానుడు ఒక్కో పేరుతో పిలవబడుతూ, పూజాభిషేకాలు అందుకుంటున్నాడు. అలాంటి వాటిలో 'విమలాదిత్యుడు' కొలువైన ఆలయం ఒకటి.

పూర్వం 'విమలుడు' అనే రాజు కుష్ఠవ్యాధితో బాధపడుతూ ఉండేవాడు. దాంతో జీవితం పట్ల విరక్తితో ఆయన భార్యా బిడ్డలను వదిలి కాశీ క్షేత్రానికి చేరుకుంటాడు. ఆదిత్యుని రూపాన్ని ప్రతిష్ఠించి అత్యంత భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తాడు. ఆయన తపస్సుకు మెచ్చిన సూర్యభవానుడు ప్రత్యక్షమై, కుష్టువ్యాధి నుంచి విముక్తుడిని చేస్తాడు. విమలుడు ప్రతిష్ఠించిన మూర్తి .. విమలాదిత్యుడు పేరుతో పూజలందుకుంటుందని అంటాడు.

## సినిమా

# 'కల్కి' రికార్డు బ్రేక్...

## విడుదలకు ముందే బాలీవుడ్ మూవీకి యమా క్రేజ్!

- రిలీజ్ కు ముందే శ్రద్ధా కపూర్ సినిమాకు భారీ క్రేజ్
- బాలీవుడ్ లో 'ఫైటర్', 'కల్కి' అడ్వాన్స్ బుకింగ్స్‌ల కలెక్షన్లను దాటేసిన 'స్త్రీ– 2'
- ఆగస్టు 15న విడుదల కానున్న చిత్రం





బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్, రాజ్‌కుమార్ రావు జంటగా నటించిన సినిమా 'స్త్రీ– 2'. ఈ సినిమా ఆగస్టు 15న రిలీజ్ కానుంది. తాజాగా సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. ఈ నేపథ్యంలో 'స్త్రీ– 2' బాలీవుడ్ లో 'ఫైటర్', 'కల్కి' అడ్వాన్స్ బుకింగ్స్‌ల కలెక్షన్లను దాటేసింది. ఇప్పటికే రూ.20 కోట్లకు పైగా వచ్చినట్లు మూవీ యూనిట్ పేర్కొంది.ఈ చిత్రానికి సంబంధించి సోమవారం ఉదయం 9 గంటల సమయానికి 1.2 లక్షలకు పైగా టిక్కెట్లు అమ్ముడయినట్లు వాణిజ్య వెబ్‌సైట్ 'సక్‌నిల్క్' తెలిపింది. ఈ జోరు ఇలాగే కొనసాగితే ఫస్ట్ డే కలెక్షన్లు రూ. 30 కోట్ల వరకు నమోదు చేసినా ఆశ్చర్యపోనవసరం లేదని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. అటు బాలీవుడ్‌లో ఆగస్టు 15న విడుదల కానున్న 'ఖేల్ ఖేల్ మేస, 'వేద' చిత్రాలతో పోల్చితే అడ్వాన్స్ బుకింగ్స్ 'స్త్రీ– 2'కే ఎక్కువ రావడం విశేషం.అమర్ కౌశిక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం... హిందీలో రూ. 22.5 కోట్లు వసూలు చేసిన 'ఫైటర్, 'కల్కి 2898 ఏడీ' మొదటి రోజు వసూళ్లను అధిగమిస్తే... ఈ ఏడాదిలో అతిపెద్ద బాలీవుడ్ ఓపెనర్ గా నిలిచే అవకాశం ఉంది.కాగా, డైరెక్టర్ అమర్ కౌశిక్ కామెడీ, హారర్ జానర్ లో ఈ మూవీ తెరకెక్కించారు. ఇక రీసెంట్ గా రిలీజైన ఈ సినిమా ట్రైలర్ కు మంచి స్పందన లభిస్తోంది.


Regt. No. 178/2021

గోమాత దర్శనం - సకల దేవతా దర్శనం

ఇందూరు గోసేవా సమితి

గోశాల దర్శనం - సకల దేవాలయ సందర్శనం

ACCOUNT DETAILS : - - - - - - -
INDUR GOSEVA SAMITHI
Account No. : 50100444432988
IFSC Code : HDFC0000982 Branch Code : 0982
HDFC BANK - NIZAMABAD.


## దేశవాళీ క్రికెట్ ఆడనున్న రోహిత్, కోహ్లీ...

### ఇతర టీమిండియా స్టార్లు కూడా బరిలోకి!



- 2024 దులీప్ ట్రోఫీలో ఆడబోతున్న రోహిత్ శర్మ,విరాట్ కోహ్లీ
- బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌ను దృష్టిలో పెట్టుకుని ఇద్దరుస్టార్ ప్లేయర్ల నిర్ణయం
- గిల్, అక్షర్, జడేజా, జైస్వాల్, సూర్యకుమార్ నుకూడా టోర్నీలో ఆడాలని కోరిన బీసీసీఐ
- జస్ప్రీత్ బుమ్రాకు మాత్రం ఈ టోర్నీ నుంచిమినహాయింపు

భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత దేశవాళీ టోర్నీలో బరిలోకి దిగనున్నట్లు సమాచారం. వీళ్లిద్దరూ 2024 దులీప్ ట్రోఫీలో ఆడబోతున్నట్లు తెలుస్తోంది. వచ్చే నెల బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌ను దృష్టిలో పెట్టుకుని రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ దులీప్ ట్రోఫీ లో ఆడాలనినిర్ణయించుకున్నారని వార్తలు వస్తున్నాయి. దులీప్ ట్రోఫీ టోర్నీసెప్టెంబర్ 5న ప్రారంభం కానుంది. టోర్నీలో ఒక రౌండ్ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో నిర్వహించనున్నారు.

అయితే, దులీప్ ట్రోఫీ ఏపీలోని అనంతపురంలో జరగాల్సి ఉంది. అయితే అనంతపురానికిఎయిర్ కనెక్టివిటీ లేకపోవడం వల్ల స్టార్ క్రికెటర్లు రావడం అనుమానంగామారింది. దీంతో బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో ఒక రౌండ్‌దులీప్ ట్రోఫీని నిర్వహించాలని బీసీసీఐ యోచిస్తోంది.ఈ దశలోనేరోహిత్, విరాట్ పాల్గొననున్నారు. ఒకవేళ ఇదే నిజమైతే రోహిత్ శర్మదాదాపు 9 ఏళ్ల తర్వాత డొమెస్టిక్ టోర్నీలో రీ ఎంట్రీ ఇస్తాడు. ఇకమిగిలిన ఆటగాళ్లు శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్,రవీంద్ర జడేజా, యశస్వి జైస్వాల్, సూర్యకుమార్ యాదవ్, కుల్దీప్ యాదవ్‌నుదులీప్ ట్రోఫీలో ఆడాలని కోరినట్లు బీసీసీ ఐ వర్గాలు వెల్లడించాయి.

అలాగే 2023 వన్డే వరల్డ్‌కప్‌లో గాయపడిన స్టార్ పేసర్ మహ్మద్ షమీ ప్రస్తుతం పూర్తిగాకోలుకోవడంతో అతడిని కూడా ఈ టోర్నీలో బరిలోకి దింపాలని బోర్డుభావిస్తోంది. కానీ, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు మాత్రం ఈ టోర్నీ నుంచిమినహాయింపు ఉన్నట్లు సమాచారం.

చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌ప్యానెల్ టోర్నమెంట్ కోసం నాలుగు స్క్వాడ్‌లు–


Edited ,Printed, Published & Downloaded at S.S Printers & File Makers , Pusalagally, Jawahar Road, Town & Dist. Nizamabad -503001 : Telangana State
www.lokamteeru.com RNI No. TEL/TEL/22018/76342 Editor : Byagal Srinivas Office Address : Chandra Shekar Colony , Nizambadad -